
# ఏమి మాయలే యమా!

కె.కె. రఘునందన




**విధి లిఖించే పని విరించిది. పైకి రమ్మని పిలిచేది మాత్రం సమవర్తే.**

**సరిగ్గా అతన్నుంచి పిలుపునందుకుని దామోదరం స్కూటర్ మీద వెళుతుంటే గుటుక్కుమని ప్రాణాలు వదిలాడు.**

**అతగాడికి యమపాశంతో కరెంట్ షాక్‌నిచ్చిన యమకింకరులు అంతలేసి దంతాలతో, తలమీద రెండువైపులా వాడి కొమ్ములతో భయంకరంగా ఉన్నారు.**

వారిని చూసిన దామోదరం బెంబేలెత్తి పోయాడు. "నేనేం పాపం చేశాను? ఇంత త్వరగా ఈడ్చుకుపోతున్నారు" దామోదరం గోలపెట్టాడు.

"అది తేల్చాల్సింది మా గురుడు యముడు" హూంకరించారు కింకరులు.

అలా గాల్లో తేలి వెళుతుంటే చీము నెత్తురు కలగలిపి పారుతున్న నది ఎదురైంది. అసహ్యంగా మొహం పెట్టాడు దామోదరం.

"ఇది దాటాకనే స్వర్గ నరకాలు నిర్ణయిస్తారు" గదమాయించారు.

ఏమాత్రం ఈత రాని దామోదరాన్ని ఆ నదిలో ముంచి ముద్దయిపోయేట్లుగా, గొరగొరమంటూ లాక్కుపోయారు.

మాంసపు ముద్దల ఇటుకలు, ఎముకల ద్వారాల్లోంచి దామోదరాన్ని ఈడ్చుకెళ్ళారు.

అణువణువూ భీతికమ్మేసింది దామోదరానికి. యమ సభలోకి అడుగుపెట్టారు.

"యమోన్నమః" అన్నారు యమకింకరులు వంగి నమస్కరిస్తూ. దున్నపోతు మీద తిష్టేసిన యముడు క్రోధారుణ నేత్రాలతో చూస్తున్నాడు.

యముడికి కుడివైపుగా తలపాగా చుట్టుకున్న ఓ పెద్దాయన గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించాల్సినంత సైజుగల గ్రంథం ముందేసుకుని కూర్చున్నాడు.

యముడు దామోదరాన్ని అతినిశితంగా పరిశీలించి "చిత్రగుప్తా! ఏమి తప్పిదము జరిగినది? ఈ పాపి ప్రాణములెందుకు తీసినట్లు?" పర్వతం మీంచి పెళ్ళజారినట్లుగా ఖంగుమన్న ధ్వని.

"ఆయువు మూడినదన్న సంగతి వేరే వివరింపవలయునా స్వామీ?" వినయంగా బదులిచ్చాడు చిత్రగుప్తుడు.

"నీ పరిహాసం కట్టిపెట్టుడు. ఈ సమస్త జీవులాయుక్షణములు నా మస్తిష్కమున పరిపూర్ణముగా నిక్షిప్తమైయున్నవి. ఎవరికి ఏ విధంగా మరణము సంభవించునో నాకు తెలుసును. అట్టిది ఇంకను మరి ఇరవై రెండు సంవత్సరముల తొమ్మిది నెలల అయిదు రోజుల ఆరుగంటల పదినిముషాల తొమ్మిది సెకన్ల కాలం ఆయువున్నది. మరి అకాలమున ప్రాణములు తోడుటకై కింకరులు ఎందులకేగిరి?" నిగ్గదీసి ప్రశ్నించాడు యముడు.

"మరి మరి" నాన్చుడు మొదలెట్టాడు చిత్రగుప్తుడు.

'సంశయమైన చూడుడు పుట సంఖ్య అరవై ఆరు కోట్ల ఎనిమిది లక్షల ఏభైవేల తొమ్మిదివందల పదమూడులో కుడివైపు దిగువభాగమున ఈతని ఆయువు లిఖించబడియున్నది. ఔనా!" మీసం దువ్వుకుంటూ ధీమాగా చెప్పాడు యముడు.

చెప్పినంత వేగంగానూ త్వరత్వరగా పుటలు తెరిచాడు చిత్రగుప్తుడు.

దిమ్మెరపోయాడు. ఒక్కసారిగా గుండాగినట్లయింది.

"ఔను ప్రభూ! ఘోర తప్పిదమే. ఇంటి పేరు పొరపాటుగా చూచితిని." చెంపలు ఎడాపెడా వాయించుకుని గుంజీలు తీశాడు చిత్రగుప్తుడు.

"మరి పర్యవసానము?" కనుబొమలు ముడిచి భీకరంగా ప్రశ్నించాడు యముడు.

"తిరిగి ఊపిరిపోసి భూలోకమున విడిచి పెట్టడమే యమ సంస్కారము. " చిత్రగుప్తుడి మాట వినగానే దామోదరం మొహం కళకళలాడింది.

అయితే అదే సమయంలో దామోదరానికి విచిత్రమైన యోచన కలిగింది.

యమకింకరులు యముని ఆదేశంతో

పుస్తకాలు

## చుక్కలు

రచన :
డా॥ పోతుకూచిసాంబశివరావు

ప్రతులకు :
విశ్వసాహితి 1-3-1-18, కవాడిగూడ,
సికిందరాబాద్, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
నవోదయ పబ్లిషింగ్ హౌస్.
వెల : రూ. 50/-

**డా॥** పోతుకూచి సాంబశివరావు తెలుగు సాహిత్యరంగంలో అర్ధశతాబ్ది పైగా నవచైతన్యం కలిగించిన సాహితీ ద్రష్ట, లబ్ది ప్రతిష్ఠులు, వివిధ ప్రక్రియలలో ఎప్పటికప్పుడు వినూత్న రచనలు చేస్తున్న సారస్వత యాత్రికులు. ఈ కవితల సంపుటికి "చుక్కలు" అని పేరు పెట్టారు. హృదయాలను అలరించే సున్నిత హాస్యం, వ్యంగ్యం కూడా మనిషి మనసును సంస్కరిస్తుందని భావించి సున్నితమైన సూక్తులను కవితలుగా అందించారు. రూపం ప్రధానంగానూ భావం ప్రధానంగాను అంతకు మించి సంస్కరణ ప్రధానంగానూ ఈ చుక్కలు రూపొందాయి. ఇవి మేధస్సులో జలలాంటి చుక్కలు, రసజ్ఞులకు అమృతపు చుక్కలు. అంతేగానీ కేవలం సిరా చుక్కలు కావు. మనిషిలో వున్నది చైతన్యం, ఆ చైతన్యమే కాంతిపుంజం. అదే పరమార్థ రూపం, కళ్యాణదీపం అని అంటారు. జీవితం పట్ల ఒక అవగాహన వుండాలి. ఊరికినే ఏడవకండి అంటారు. అంతేగాదు నవ్వుతూ బతికితే నయనాలు పద్మాలు అవుతాయి.

సమాజాన్ని, రాజకీయాలను తన వ్యంగ్యంతో ఒక్కసారి ఝుళిపించాడు రచయిత. ఆ ఒక్కటీ అడక్కు అని నేడు నేత అంటున్నాడు. ఇంతకీ ఆ ఒక్కటీ ఏమిటి? ఎవరికి వారు వూహించుకోవలసినదే. రాజకీయవేత్తల మంతనాలు హాస్యాస్పద తంత్రాలు అంటారు. వారి అంతర్గత రహస్యాలు పత్రికలకు, ప్రజలకు తెలుసు. కారులు, బారులు కలిగివున్న కామందు నేతలు ఘనాపాఠీలు. అవును నేడు వారు చెప్పేదే వేదం కదా!

ఆశ నిరాశల మధ్య ఊగిసలాడుతూ ఎదగటానికీ తపనపడే మనిషికి కొంత వూరట కలిగించారు. జీవితం ఒక సుఖమయ పోరాటం అన్నారు. ఆ పోరాటంలోని నిమ్నోన్నతాలు మనిషికి గుణపాఠాలు. వాటినే మార్గాలుగా ఎంచుకుంటే, మనుషులు మహాత్ములవుతారు.

మరొక చుక్కలో ఈ ఇల్లు మనది కాదు, ఈ ఒళ్ళు నాదీ కాదు. పంచభూత ప్రవాహంలో పట్టుబడిన పగడాలు అని తాత్విక ధోరణిని అవలంభిస్తారు. మమత స్వార్థం కారాదు, మమతలో నిష్కామ మాధుర్యం పొందాలి అని మమత ప్రయోజనం మాధుర్యమేనని చెబుతారు.

మరో చుక్కలో టీవీలలో 24 గంటలూ వార్తలు వినే మగవారిని. సీరియల్స్ చూసే ఆడవారిని సున్నితంగా హెచ్చరించాడు. టీవీలు చూడ ధ్వని కాలుష్యం, ఏడుపు దృశ్యాల చూడ విషాదమే బతుకుల నిండా అని చెబుతారు. ఇంకా ఎన్నెన్నో, అన్నీ ఆలోచనా ప్రేరకాలే. ఈ చుక్కలను భావ చక్షువులతో చూడాలని బాపురెడ్డిగారు అంటారు.

అనంతాకాశానికి వెలుగునిచ్చే స్వయం ప్రకాశక తారల వలె యీ చుక్కలు సాహితీ రంగానికి వెలుగులు అందివ్వగలవు. నిజానికి రచయిత ఆశయం కూడా అదే.

**- వాసిరాజు రంగారావు**

భూలోకానికి తీసుకెళ్ళే ప్రయత్నంలో ఉండగానే "ఓసారి యముడితో ఓ చిన్న కోరిక విన్నవించుకుంటాను." అన్నాడు.

"అలాగే కానిమ్ము" అన్నారు వాళ్ళు.

"స్వామీ సమవర్తీ! నేను పొరపాటుగా మీ లోకమున అడుగుపెట్టినా మిమ్ములను దర్శించుకొను అదృష్టం కలిగింది. అయితే స్వర్గ నరకములు ఇచ్చటనే నిర్ణయించుతారని, నరకమున బాధలు మహా దారుణంగా ఉంటాయని హింస భరింపశక్యం కాదని మా మానవుల అంచనా. కానీ మా నరులు ఇప్పటికే అనేక రీతుల నరక యాతనను అనుభవించుచుంటిరి. మరి మీ నరకమున బాధలు ఘోరమా? మా భూలోకమున ఘోరమా? తెలుసుకోవాలన్న కోరిక మిక్కుటముగానున్నది. వీలున్నచో తీర్చెదరా?" అభ్యర్థనగా చూశాడు దామోదరం.

"ఏమంటివేమంటివీ? మీరు నరక బాధలు ముందే అనుభవించుచుంటిరా? మీ పాపములు లెక్కించిన పిదప మేము ఇచ్చట శిక్షలు వేయవలసి వున్నది. కానీ ఎంతటి అపచారమొనరించుచున్నారు. అలా జరుగుటకు వీల్లేదు" కోపంగా చూశాడు యముడు.

"వీల్లేదని మీరనుకుంటే లాభం ఏమిటి? మా లోకంలో నరకబాధలు ఏనాటినుంచో వున్నవి. మచ్చుకు కొన్ని వినండి చెబుతా..దీర్ఘ వేసవి వల్ల కరువు రక్కసి విలయతాండవం చేస్తున్నది. రైతులు మహానరక యాతన పడుతున్నారు. అంతుపట్టని జబ్బులు, అందులో ఎయిడ్స్ మహమ్మారితో మహానరకం. దీని ముందు మీరు పెట్టే హింస దిగదుడుపే. పగలంతా పనిచేసి కాస్తంత కునుకు తీద్దామనుకునే జనాలకు విద్యుత్తు కోత దారుణంగా పీడిస్తోంది. దోమలు పెట్టే చిత్రహింసలు మీ కింకరులు కూడా పెట్టలేదేమో! ఇంక నిరుద్యోగులు పడే నరకం, కట్నం వేధింపులతో కొందరు, లైంగిక వేధింపులతో మరికొందరు స్త్రీలు పడే ఈతి బాధలు అన్నీ ఇన్నీ కావు. మృత్యువాతకు గురిచేసే పోలీసుల థర్డ్ డిగ్రీ మెథడ్స్ మీ కింకరులకు చేతకాకపోవచ్చును. ఇలా చెప్పుకుంటూ పోతే మా భూలోకపు నరకం గురించి రిసెర్చి చేసి పెద్ద గ్రంథం రాయొచ్చు" గర్వంగా చెప్పాడు దామోదరం.

"ఏమేమీ మా నరకలోకమునే ఎద్దేవా చేయుచుంటివా? ఇచ్చట మేము విధిస్తున్న శిక్షలు అనుభవించే హింసలు ఎందులకూ కొరగానివనా నీ ఉద్దేశ్యం? ఒకరి అభివృద్ధిని చూసి ఓర్వలేని నీ నరబుద్ధిని పోనిచ్చుకున్నావుగాదు. మా విధానాలు, పద్ధతులు ప్రత్యక్షముగా నీకు తిలకింప చేసినచో నీకు తలకెక్కును. మా వెంట రమ్ము. దారుణా.. మారణా.. తీసుకురండు."

"చిత్తం స్వామీ!" దారుణ, మారణాలు దామోదరాన్ని తీసుకువెళ్ళారు.

యముడు దున్నను అదిలించాడు. అది పెద్దగా అరిచి బయలుదేరింది.

నల్లటి రాతి గుహ.. నిప్పులు విరజిమ్మే దివిటీలు.. మరోవైపు పెద్ద ఇత్తడి గంగాళంలో చీము నెత్తురు సలసల మరుగుతున్నాయి.

"ఇది మహా దుర్వాసనా ప్రాంతం. దీని ప్రభావం పది కోసుళ్ళ దూరం వరకూ వ్యాపించును. నీకేమీ అనిపించలేదా?" చిత్రంగా చూసి అడిగాడు యముడు.

"అబ్బే ఏమీ లేదే" నవ్వేశాడు దామోదరం.

"ఏమీ? " విస్తుబోయి ప్రశ్నించాడు యముడు.

మళ్ళీ నవ్వి "సంవత్సరానికి ఓసారి కూడా శుభ్రతకు నోచుకోని మా మున్సిపల్ కాలువ కంపు ముందు ఇదెంత" అన్న దామోదరాన్ని చూసి అగ్గెత్తుకొచ్చింది యముడికి.

"ఓహో! ఏమీ నీ కండకావరం అంత తేలిగ్గా తీసివేసెదవా? దారుణా మారణా అటువైపుకు తీసుకుపొండు" అని మరో దారంట పోయాడు యముడు.

దామోదరానికి ఈసారి ఆశ్చర్యం కలిగించిన దృశ్యం అక్కడ బియ్యం రాశులు రాశులుగా ఉన్నాయి.

ఎదురుగా బానకడుపుతోనున్న వ్యక్తి కూర్చున్నాడు. ప్రక్కనే కొరడా పట్టుకుని ఓ కింకరుడు నిలబడ్డాడు. వ్యక్తి బియ్యం బుక్కలేక బుక్కుతున్నాడు.

"ఇదో శిక్షా" అన్నట్లు చూస్తూ కిసుక్కున నవ్వాడు దామోదరం.

"అకారణ హాసమేమి?" ఆగ్రహంగా అడిగాడు యముడు.

"మా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పనికి ఆహార పథకంలో ఎందరో నాయకులు పందికొక్కుల్లా టన్నుల కొలదీ బియ్యం బుక్కుతునే ఉన్నారు. దాని ముందిదేపాటి?" పేలవంగా అన్నాడు దామోదరం.

"చిత్రగుప్తా! వివరింపుము" హూంకరించాడు యముడు.

ఆ కుదుపుకి మహిష గంటలు భయంకరంగా మ్రోగాయి.

చిత్రగుప్తుడు ఉలిక్కిపడి గొంతు సవరించుకుని "మానవా ఈ పాపిని మీ భూలోకమున విడిచి పెట్టినారేమోగానీ మా నరకమున వదిలిపెట్టే ప్రశ్నలేదు. అన్నార్తులకై వినియోగించవలసిన బియ్యమును దొంగ త్రోవలో బుక్కిన ఈతనికి శిక్షగా అక్కడెంత బియ్యం బుక్కినాడో అంతకు రెండింతలు పొట్ట చెక్కలయ్యేదాకా బుక్కిస్తాం" చెప్పాడు.

దామోదరం ప్రశంసగా చూస్తూ "భేష్" అనగానే తమకు మార్కులు పడ్డాయని పొంగిపోయాడు యముడు.

మరికొంత ముందుకు సాగారు.

అక్కడ జనం క్యూ కట్టి వెళుతున్నారు. వారికి ఎదురుగా ఓ భారీ పెనం ఎర్రగా కాలుతున్నది. నల్లసేనపు రాతిలాంటి దృఢకాయుడొకడు ఒక్కొ

## జిత్తులమారి నక్కకి అంతులేని భక్తి



మనవాళ్ళు అంటుంటారు సందర్భానుసారంగా. "నక్క ఒకచోట గౌరీకళ్యాణం పాడుతుందా" అని. ఔను పాడుతుందనే చెప్పాలేమో ఉత్తర కర్నాటకలో జరిగింది చూస్తే.

ఒక నక్క ఒకరోజు అకస్మాత్తుగా ఒక ఇంట్లోకి ప్రవేశించింది. సరాసరి దేవుడి దగ్గరకిపోయింది. ఎవరికీ హాని చేయలేదు. ఇల్లు వదిలిపెట్టడానికి ఇష్టపడనూ లేదు. అంతా ముక్కు మీద వేలు వేసుకున్నారు.

ఆ ప్రాంతంలో నక్కలున్నాయి. కానీ ఎవరికీ చిక్కవు. అటువంటిది కోరి మరీ చెన్నబాసప్ప ఇంట్లోకి, అదీ దేవుడి గదిలోకి దూరింది. దేవుడి దగ్గర పీఠం వేసింది. 3 రోజులు ఇలా గడిచిపోయింది. వారం రోజుల్లో ఇంట్లో వాళ్ళతో కలిసిమెలిసి తిరిగింది. అంతా సర్దుకుపోయారు. అందరూ పూజలు చేస్తున్నంతసేపు అలా శ్రద్ధగా నిలబడేది దీప ధూపాలను తిలకించేది.

ఆహారం అందించినా రెండు రోజులు తినలేదు. తరువాత పాలు అన్నం తినడం మొదలెట్టింది. తరువాత ఆ ఇంట్లోవాళ్ళు దానిమీద అభిమానం పెంచుకున్నారు. పెంపుడు కుక్కని దాని దగ్గరకు పోనిచ్చేవారు కాదు. ఏ దైవాంశతో తమ ఇంట్లోకి ప్రవేశించిందో జ్యోతిష్కులు, పురోహితులను సంప్రదించారు.

కాని ప్రభుత్వ యంత్రాంగం ఊరుకోదు కదా! 'దాని బాధ్యతలను అది నిర్వర్తించింది. ఇలా ఒక అటవీ మృగం మానవ జనాభాలోకి వస్తే ఏ అరిష్టమైనా వారి ప్రోద్బలంతోనే జరిగినట్లువుతుంది. పైగా ఇలా ఉంచుకోడం నేరం కూడా. "మేము దానిని పట్టి తీసుకొని రాలేదు. అది దానంతట అది వచ్చింది. దానికి ఏ హానీ తలపెట్టలేదు. ఎందుకు పంపేయాలి" అని కుమార్తెలు ప్రశ్నించారు కూడా.

మొత్తానికి ఆ నక్కను 8 రోజుల తరువాత అడవిలోకి వదిలిపెట్టారు. **- జిమ్మి కోనేటిరావు**

క్కరి చేయి అందుకుని బొటనవేలిని పెనం మీద కసిగా అణిచి కాలుస్తున్నాడు.

"చూచితివా! మా హింస ఎట్లున్నది?" మహా గర్వంగా నవ్వాడు యముడు.

"కారణమేమి యమా?" బుర్ర గోక్కుంటూ అడిగాడు దామోదరం.

"ప్రజాస్వామ్య విరుద్ధంగా రిగ్గింగ్‌కు పాల్పడి దొంగ ఓట్లు వేసినందుకు శిక్షగా" చిత్రగుప్తుడు వివరింపగా యముడు చిద్విలాసంగా నవ్వాడు.

దున్న బుర్ర విదిలించింది. గంటలు వికృతంగా ధ్వనించాయి.

యముడు కదలగానే దామోదరాన్ని కూడా ముందుకు నడిపించారు.

అక్కడ చిత్రమైన దృశ్యం.

ఓ పొడుగాటి ముసలాయన్ను గోతులలో సూది రాళ్ళ మీద పరుగులెత్తిస్తున్నారు. అతని పాదాల నుండి రక్తం ధారలై కారుతోంది.

ఈసారి యముడు ఆదేశించకుండానే చిత్రగుప్తుడు గొంతు సవరించుకున్నాడు.

"ఆయనో అవినీతి మంత్రి. ఎన్నికల్లో గెలిచిన పిదప ప్రజలపట్ల ఏమాత్రం కృతజ్ఞత చూపలేదు. తన నియోజకవర్గమంతా గోతులతో గుంటలతో భయంకరంగా తయారైనా రోడ్లు బాగు చేయలేదు. నిధులన్నీ తన సొంతానికి వాడుకున్నాడు. ఆ రోడ్లపై ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. వేలమంది మరణాలకు కారణమైన ఈ పాపికిదే సరియైన శిక్షగా భావించితిమి. ఈ హింస చాలదా?" అన్నాడు వివరంగా.

తగిన శాస్తి జరిగిందన్నట్లు దామోదరం చూసే సరికి యముడు అదే పొగడ్తగా భావించి ఉబ్బిపోయాడు.

మరొక చోటుకి మారారు.

అక్కడ కొందరు నగ్నంగా నిలుచున్నారు. వారికి మధ్యన ఓ బుట్ట పెట్టారు. అందులో చీట్లువేసి ఒక్కో చీటిని తీసుకొమ్మని అదిలిస్తున్నారు. ఏడుస్తూ తీసుకుంటున్నారు వాళ్లు.

"ఇదేం శిక్ష.. అయినా చీటీ తీసుకోడానికి ఏడుపెందుకు?" వెటకారంగా నవ్వాడు దామోదరం.

"పొరపాటు పొరపాటు వాళ్ళు శిక్ష ఎంచుకుంటున్నారు" అన్నాడు చిత్రగుప్తుడు.

ఇంకా అయోమయం నుండి తేరుకోని దామోదరంను విడ్డూరంగా చూస్తూన్న యముడు ఓ కింకరుడితో "ఈతనికి రెండు చీట్లు తెచ్చి ఇమ్ము" అని ఆదేశించాడు.

తన చేతిలో పెట్టిన చీట్లు తెరచి చదివాడు దామోదరం.

"గొడ్డలితో చేతి వేళ్ళు తెగనరకుట"

"బుర్రను బండరాయితో చితుకగొట్టుట"

"ఎలా వున్నది?" మీసం దువ్వి ప్రశ్నించాడు యముడు.

"ఇంతకీ ఏ నేరానికి ఈ శిక్ష?" సందేహం వెలిబుచ్చాడు.

"మీ భూలోకంలో చిట్‌ఫండ్ కంపెనీలు బోగస్‌గా తయారౌతున్నాయా? ప్రజల నెత్తిన టోపీ పెట్టి మోసం చేస్తున్నారా? అటువంటివారు మీ లోకమున బ్రతికి బట్టగట్టగలరేమోగానీ మా వద్ద చచ్చినట్లు శిక్ష అనుభవించాల్సిందే" అన్నాడు చిత్రగుప్తుడు.

"ఆ చీట్ల మోసానికి చీట్ల ద్వారా శిక్షా? భలేభళే" చంకలు గుద్దుకున్నాడు దామోదరం.

యముడు మరింత ఉత్సాహంతో ముందుకు కదిలాడు. అదే దారంట మరికొందరిని ముళ్ళ గదలతో అదిలిస్తూ ఓ చీకటి గదిలోకి తోసేస్తున్నారు.

"అది కుంభకోణాల విభాగం. ఆ నేరాలకి పాల్పడ్డ పాపులను కొంత కాలం బంధించుతాం. ఆ గుహ పైభాగం నుండి మల మూత్రాలను ధారాపాతంగా కురిపిస్తాం. దానిలో మగ్గి చావాల్సిందే" కసిగా పలికాడు యముడు.

ఈసారి తన పొగడ్తలతో యముడని అందలానికి ఎక్కించాడు దామోదరం.

ఇంకా కల్తీకి పాల్పడ్డవారికి, అక్రమసంబంధాలవారికి, గూండా, రౌడీలకు ఎటువంటి శిక్షలు వేస్తారో ప్రత్యక్షంగా చూపించాడు.

"మానవా! మా లోకమున మేము చూపించే నరకం ఎట్లున్నదో నీ కనులారా గాంచినావు కదా! నీకిప్పుడైనా సందేహము వీడినదా?" దామోదరం వైపు అనుమానంగా చూశాడు యముడు.

"మా లోకమున తప్పించుకున్న దగాకోర్లకు ఈ లోకంలో కఠినంగా దండించటం బాగుంది" ప్రశంసించాడు దామోదరం.

"అయితే నీవింక మీ లోకమున కేగవచ్చును. వెళ్ళే ముందు నీకో చిన్న మనవి. " అని సూటిగా చూశాడు యముడు.

"ఏమిటి?" అడిగాడు దామోదరం.

"మీ నరులకు మా నరకముపై చాలా చులకన భావమున్నట్లు నీ రాక తెలియజేసింది. అందువలననే అచ్చట కన్నుమిన్ను గానక మిడిసిపడి అపరాధములు ఒనర్చుచుంటిరి. పైగా శిక్షలనుండి తేలిగ్గా తప్పించుకొనుచుంటిరి. అయితే నీవంటి వారు ప్రత్యక్షంగా మా నరకమును తిలకించి ఇచ్చట హింసలెటువంటివో తెలుసుకుంటివి కాబట్టి వీటిని మీ భూలోకమున సర్వులకూ తెలియజేయవలసి ఉన్నది. అదీ సోదాహరణంగా" అని యముడు దామోదరానికి చెప్పి చిత్రగుప్తుని వంక చూశాడు.

దారుణ, మారణ అన్న ఇద్దరు యమకింకరులతో దామోదరాన్ని భూలోకమున దిగవిడిచి రమ్మని చెప్పాడు చిత్రగుప్తుడు.

తదుపరి చిట్టా తిరగేసి పుట తెరచి దామోదరం ఆయుక్షణాలను సవరణ చేశాడు.

❊ ❊ ❊

నిద్రలోంచి లేచినట్లుగా లేచాడు దామోదరం. వాచీ చూసుకున్నాడు సాయంత్రం నాలుగయింది.

ఆ మహానగరంలో ఎవరూ అతన్ని పట్టించుకున్నట్లు లేదు. గబగబా లేచాడు. స్కూటర్‌ను నుంచోబెట్టాడు. యమ స్పీడుగా ఆఫీసు చేరాడు.

ఆఫీసర్‌ను కలిసి ఆలస్యానికి కారణం వివరించబోయాడు దామోదరం.

"నీ కాకమ్మ కథలు నాకొద్దు. సి.ఎల్. నోటయిపోయింది. దయచేయి" అన్నాడు ఆఫీసర్ మునీశ్వర్.

"నేను నరకానికి వెళ్ళాను. అక్కడ" అని ఇంకా వివరాలు చెప్పబోతుంటే ఆపి పడిపడి నవ్వాడు ఆఫీసర్.

తను నరకంలో చూసిన వింతలు విశేషాలు చెప్పటానికి ఉవ్విళ్ళూరిన దామోదరం వాలకం గ్రహించి తమలోతాము నవ్వుకున్నారు స్టాఫ్.

ఆ సమయంలోనే ఓ ముసలాయన యు.డి.సి. మార్కండేయశర్మ దగ్గరకు వచ్చి తన పనేదో చెప్పి త్వరగా చేయమని చెపితే అయిదు వందలు ఔతాయన్నాడు శర్మ.

ఆ ముసలాయన జేబులోంచి అయిదు వందలు తీసి ఇవ్వబోతుంటే గబగబా పరుగులాంటి నడకతో అడ్డంగా వెళ్ళి "తప్పు ముసలాయనా! అలా లంచం ఇవ్వకూడదు. ఇదిగో మార్కండేయులూ నువ్వు లంచం అడగకూడదు. మీ ఇద్దరి చేతులూ నరికేస్తాడు ఆ యముడు." అని బెదిరించాడు దామోదరం.

వికటంగా నవ్వి "మన ఆఫీసరే మనందరికీ

***(మిగతా 23వ పేజీలో చూడండి)***

# KERALA "AYUS" Multispeciality Ayurvedic Hospitals

Plot No. 226, Road No. 78, Filmnagar,
Jubilee Hills, Hyderabad-33 Ph : 23551922, 23551933
Plot No. 27, NCL Enclave, Opp. JJ. Grape Garden, Kompally,
Medchal Road, R.R.Dist., Ph : 55536035



Dr. G. VIJAY KUMAR

**KERALA "AYUS" Completing its 4 years of Service in treating all Chronic Diseases with dedicated team of Doctors and Kerala Therapisits.**

## I. *We Offer Speciality & Traditional Panchakarma Therapies for :*

- Diabeties Mellitus and its complications
- Hypertension and its complications
- Bronchial Asthma
- Arthrities & Joint Pains
- Low back pain & Slipdisc
- Spondylities (Cervical & Lumber)
- All Chronic Skin Diseases
- All Gynaecological Problems
- All Neurological Problems (Paralysis), Facial Paralysis, Nervous Weakness, Psycosomatic Disorders
- Male Impotency & Infertility
- Urological Problems (Renal Stones)

## II. *Ayurvedic Health Care Packages for :*

- Obesity
- Sutikaraksha (Post Delivery Package)
- 40 Plus (For Women) Package

## III. *Ayurvedic Beauty Package for :*

- Skin with Natural Complexion
- Hair Falling

## IV. *Total Body Rejuvenation Therapy*

This therapy is most effective way to alleviate stress and combat functional impairment of the body.

*Enjoy our Highly experienced Kerala Traditional Ayurvedic Therapist's Healing Touch.*

DAILY YOGA TRAINING WILL BE GIVEN BY EXPERIENCED YOGA THERAPIST.

(CONSULTATION BY PRIOR APPOINTMENT)

"AYUS" *The Way from Illness to Health*


## ఏమి మాయలే యమా! కథ

(12వ పేజీ తరువాయి)

యముడు. అతగాడే పట్టించుకోడు. పైనున్న యముడేం చేస్తాడు బోడి" నిర్లక్ష్యంగా తీసి పారేశాడు మార్కండేయశర్మ.

"ఉండు నీ కరప్షన్ విషయం మునీశ్వర్‌గారితో చెబుతా" అని గయ్యిన ఎగిరి గభాలున ఆఫీసర్ ఛాంబర్‌లోకి దూకాడు దామోదరం.

సరిగ్గా అదేక్షణంలో మునీశ్వర్ టైపిస్ట్ దేవిని వెనుక నుండి వెళ్ళి ముద్దులాడబోతున్నాడు.

"అరె అదేంటిసార్ తండ్రిలాంటి మీరు ఈ నీచపు పనికి ఒడిగడుతున్నారు. ఈ నేరానికి ఆ నరకంలో యముడు వేసే కఠినశిక్ష ఘోరాతి ఘోరంగా ఉంటుంది వదిలిపెట్టండి" అని అరిచాడు దామోదరం.

తనని అడక్కుండా లోనికి వచ్చి రాద్ధాంతం చేస్తున్న దామోదరాన్ని చూసి వెర్రెత్తిపోయి "గెటౌట్" అని అరిచాడు మునీశ్వర్.

ఖంగుతిన్న దామోదరం బయటకు తుర్రుమన్నాడు జడసిపోయి.

తమ ఆఫీసు ఓ అవినీతి నిలయంగా గోచరించింది. అంతేకాదు, ఈ లోకమంతా పాప పంకిలంగా అనిపించసాగింది దామోదరానికి.

అతనికి యముడు నరకం అన్న పదాలు ఊత పదాలైనాయి. ఇంటికి చేరాడు. ఆ సరికే అతని కోసం మహా ఆదుర్దాగా చూస్తున్నది సుమతి.

"ఎక్కడికెళ్ళారండీ" అనడిగింది కుతూహలంగా.

"యమ లోకానికి" అన్న జవాబు విని భర్త ఏదో చిరాకులో వున్నాడు అనుకొని తన పనిలో తాను నిమగ్నమైపోయింది సుమతి.

అదే సమయంలో ఎదురింటివాళ్ళు పాల కోసం వచ్చారు. దామోదరం భార్య పెరట్లోకి వెళ్ళి గేదె పాలు పితికించుకుని వచ్చి, ఆ పాలలో గిన్నెడు నీళ్ళు కుమ్మరించింది.

"హవ్వ పాలల్లో నీళ్ళు కలపటం కల్తీ నేరం కిందకొస్తుందే. దీనికి నరకంలో శిక్షలు క్రూరంగా వుంటాయి తెలుసా?" అని విరుచుకుపడ్డాడు దామోదరం.

"ఇది మామూలే దానికి అంతలా అరుస్తారేంటి? మనం నీళ్ళు కలపకుండా ఇచ్చినా నమ్మరు" భర్త మాటలు ఖాతరు చేయనట్లు వెళ్ళిపోయింది సుమతి.

అయితే రానురాను దామోదరం ఇంటా బయటా ఎక్కడ అవినీతి జరిగినా అన్యాయం అనిపించినా నరకం అక్కడ అమలు చేసే శిక్షలు గురించి ఉపన్యాసం ఇస్తున్నాడు.

తను ప్రత్యక్షంగా నరకాన్ని తిలకించానని చెబుతున్నాడు. కానీ, జనం దామోదరానికి పిచ్చి ఎక్కిందనే అనుకున్నారు. అయితే అప్పుడప్పుడూ జరిగింది కలో, నిజమో తెలీని అగమ్యం చుట్టుముట్టి బుర్ర పీక్కోవాలనిపిస్తోంది దామోదరానికి. ✱